లావు అవుతావంటూ..

మల ద్వారం ద్వారా గాలి పంపింగ్ ■ చికిత్స పొందుతున్న బాధితుడు

ఐనవోలు, జూలై 26 : మద్యం మత్తులో చేసిన పని ఓ యువకుడిని హాస్పిటల్ పాలు చేసింది. మండల కేంద్రంలోని ట్రాక్టర్ మెకానిక్ షెడ్డులో ఈ నెల 20న రాత్రి ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన ఓ మెకానిక్, గూడ్స్ ట్రాలీ డ్రైవర్లు ఐనవోలుకు చెందిన ఓ ట్రాక్టర్ డ్రైవర్‌ను బక్కగా ఉన్నావంటూ ఆటపట్టించారు. వరుసకు బామ్మర్ది అయిన ట్రాక్టర్ డ్రైవర్‌ను నీకు గాలి పెడితే లావుగా అవుతావని జోకులేశారు. ఏదో సరదాగా అంటున్నారులే అని సదరు ట్రాక్టర్ డ్రైవర్ నవ్వుతున్నాడు. ఇంతలో మెకానిక్, గూడ్స్ ట్రాలీ డ్రైవర్ ఇద్దరు కలిసి సదరు ట్రాక్టర్ డ్రైవర్‌కు బలవంతంగా మల ద్వారంలోకి హైడ్రాలిక్ ఎయిర్ ప్రెషర్ ద్వారా గాలి పంపించారు. దీంతో అతడు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో మెకానిక్, గూడ్స్ ట్రాలీ డ్రైవర్లు వెంటనే హనుమకొండ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు పెద్ద పేగు లోకి గాలి చేరిందని వెంటనే ఆపరేషన్ చేశారు. అప్పటి నుంచి ట్రాక్టర్ డ్రైవర్ చికిత్స పొందుతుండగా, ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉంది. హాస్పిటల్ ఖర్చు మొత్తాన్ని మెకానిక్, గూడ్స్ ట్రాలీ డ్రైవర్లు భరిస్తున్నారు. ఈ విషయంపై ఎస్సైని వివరణ కోరగా దీనిపై ఎటువంటి ఫిర్యాదు రాలేదన్నారు.

ప్రేరణ జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులు : డీఈవో

హనుమకొండ చౌరస్తా, జూలై 26 : జాతీయస్థాయి ప్రేరణ శిక్షణకు ఎంపికైన ఇద్దరు విద్యార్థులను డీఈవో మహ్మద్ అబ్దుల్‌హై హనుమకొండలో అభినందించారు. పంథిని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి కర్ణకంటి అక్షయ్ రామ్, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల కాజీపేటకు చెందిన గండి వర్ష (పదో తరగతి విద్యార్థిని) ఈ జాతీయ శిక్షణ శిబిరానికి జిల్లా నుంచి ఎంపికైంది. వీరికి గైడ్ టీచర్‌గా కాజీపేట బాలికోన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు సునీత విద్యార్థులతో పాటు గుజరాత్‌లోని వాడ్‌నగర్ శిక్షణ శిబిరానికి ఆగస్టు 1న బయలుదేరి వెళ్తారు. కార్యక్రమంలో జిల్లా గుణాత్మక విద్య సమన్వయ అధికారి శ్రీనివాస్, పంథిని హెచ్ఎం ఆనందం, ఉపాధ్యాయులు సునీత, రవీందర్, నిర్మల పాల్గొన్నారు.

బీజేపీ నాయకులకు కళ్లు కనిపించడం లేదు

■ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ■ కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

హనుమకొండ చౌరస్తా, జూలై 26 : రాజేందర్‌రెడ్డి నిర్లక్ష్యం వల్ల బడ్జెట్‌లో వరంగల్ జిల్లాకు నిధులు రాలేదని బీజేపీ నాయకులు అనడం సిగ్గు చేటని, హనుమకొండ నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకువస్తే వాళ్లకు కళ్లు కనిపించడం లేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం)లో హనుమకొండ మండలానికి చెందినన 51 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌పై విమర్శించే నాయకులు ఒక్కసారి కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి, స్మార్ట్‌సిటీ వరంగల్ నగరానికి ఏ మేరకు నిధులు కేటాయించారో చెప్పాలన్నారు. కాజీపేట బస్టాండ్ కోసం రైల్వే జీఎంని కలవగా వారు సానుకూలంగా స్పందించిన తరుణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

ఉపాధ్యాయుడికి అవార్డులు

మడికొండ, జూలై 26 : పీఎం కేంద్రీయ విద్యాలయంలో చిత్రకళ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న అనబత్తుల వెంకన్న కళారత్న ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్ సొసైటీ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఆన్‌లైన్ ఆర్ట్ కాంబినేషన్‌లో పాల్గొని కళాగౌరవ, కళారత్న అవార్డులను అందుకున్నారు. ప్రిన్సిపాల్ సుభాషిణి వెంకన్నను అభినందించారు.

గంజాయి విక్రయదారుడి అరెస్టు

కాజీపేట, జూలై 26 : దర్గా కాజీపేటలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన ఘటన శుక్రవారం జరిగింది. సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన కథనం ప్రకారం.. దర్గా కాజీపేట ప్రాంతంలో ఎస్సై నవీన్‌కుమార్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గమనించిన ఓ వ్యక్తి పారిపోతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. అతడి వద్ద రూ.3500 విలువైన 100 గ్రాముల గంజాయి లభించింది. అతడిని విచారించగా తన పేరు ఎండీ సలీం అని, అష్జల్ నగర్ దర్గా వాసినని చెప్పాడు. 20 ఏళ్లుగా దర్గా మసీదులో దేవుడి ఫొటోలు, ఉంగరాలు అమ్ముకుంటూ అక్కడే పడుకుంటున్నట్లు తెలిపాడు. గంజాయి అవాటు కావడంతో చేసే పనితో వచ్చే డబ్బులు సరిపోక పోవడంతో కాజీపేట రైల్వే జంక్షన్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి దర్గాలోని యువకులకు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు చెప్పాడు. అతడిని అరెస్టు చేసి కేసు నమోదు రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

IN THE COURT OF THE III.ADDL. JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA

O.S. No. 273 of 2024

Between:
1. Veeramaneni Srujana
2. Saini Surya
3. Saini Maansi ...Plaintiff

And
1. To whomsoever it may concerned
2. The Commissioner of Police, Warangal District
3. The District Collector, Warangal
4. The Chief Engineer (irrigation), Mulugu District. ...Defendants

To
R-1) To whomsoever it may concerned

NOTICE

The Plaintiffs filed O.S.No.273 of 2024 to declare them as legal heirs of late Sri Saini Prakash, S/o late Sri Saini Kamalakar, who died on 16-2-2019, while in service as Police Constable vide P.C.No. 1051 of Police Station: Athmakur, leaving behind the plaintiffs as his legal heirs and successors. The said suit is posted on 23-8-2024 for appearance and calling for objections if any, from anybody in declaring the plaintiffs as legal heirs of said late Sri Saini Prakash.

Please take notice that if anybody is/are having any objection/s, you shall appear either in person or through advocate on 23-8-2024, at 10:30 A.M before the said Hon'ble court and file objections if any in the said suit, failing which, the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT //
Dated:26-07-2024,
Sd./- **MD. FAZULRAHMAN,** Advocate
H.No. 1-7-885/1/25, Flat No.302, S.L.N. Avenue, Nandi Hills, Hunter Road, Hanamkonda.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, the under signed **KATTEKOLA SREEVIDYA**, (New Name) previously called **NAGAVARAPU RAJITHA** (Old Name), and Residing of H.No. 2-12-294/1, Road No. 13, Vijaya Ganapthi Colony, Kakatiya University, Hanumakonda Mandal, HANUMAKONDA District, Pin Code: 506009, T.S., Solemnly declare.

WANTED

★Wanted PRO's for MBBS in Abroad Education. Please Contact Phone No. 8121554649.
NTW-314856

DOCUMENTS MISSING

★My name is **CHIDARA SHIVA GANESH GUPTA, S/o. MUKTEESHWAR GUPTA,** I lost my original registered documents No. **627/1984 of SRO Sangareddy** while traveling from Pochammaidan to Mattewada, If anyone shows up, please provide. H.No. 5-57, Mattewada, Warangal.
NTW-17175

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

బస్సు సౌకర్యం కల్పించండి

ఐనవోలు, జూలై 26 : తమ గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ వెంకటాపురం గ్రామస్తులు హనుమకొండ ఆర్ఎంకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కాజీపేట నుంచి వయా వెంకటాపురం మీదుగా ఐనవోలుకు బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఉదయం 7, 9 గంటలకు, సాయంత్రం 5, 8 గంటలకు బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థులు, ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. గ్రామస్తులు చిరంజీవి, కరుణాకర్, శ్రీదేవి, లలిత, మధూరి, కవిత, వైష్ణవి, రాధ, భాగ్య, లలిత ఉన్నారు.

గాంధీ ఫెలోషిప్ ప్రోగ్రామ్‌కు రామేశ్వరం

హనుమకొండ చౌరస్తా, జూలై 26 : పుణేలోని భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ వారి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ నేచురోపతి వారి ప్రతిష్టాత్మక 'గాంధీ ఫెలోషిప్ ప్రోగ్రాం'కు విశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్ రామేశ్వరం ఎంపికైనట్లు వెల్లడించారు. ఆరు నెలల్లో రామేశ్వరం ఒక రిపోర్ట్‌ను తయారు చేసి వారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

సఖీ సేవలపై అవగాహన కల్పించాలి

- ఎల్లప్పుడూ అందుబాటులో హెల్ప్‌లైన్
- 162 అంగన్‌వాడీలను ఉన్నతీకరిస్తాం
- కలెక్టర్ పీ ప్రావీణ్య

సఖీ సెంటర్ నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, జూలై 26 : సఖీ వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై మహిళల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. శుక్రవారం ఎక్సైజ్ కాలనీలోని సఖీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి సిబ్బందితో మాట్లాడుతూ.. సోషల్ మీడియా ద్వారా సఖీ కేంద్రాలు అందిస్తున్న సేవలకు ప్రచారం కల్పించాలని సూచించారు. సఖీ వన్ స్టాప్ కేంద్రం ద్వారా బాధిత మహిళలకు కౌన్సెలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, న్యాయ, పోలీస్ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సఖీ కేంద్రం హెల్ప్‌లైన్ నంబర్ 087024 52112 ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని బాధితులకు వీడియో కౌన్సెలింగ్‌కు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సఖీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు వివరిస్తూ గోడ పత్రికలు అంటించాలని సూచించారు. స్థానిక చానల్స్‌లో వీడియోల ద్వారా సేవలపై ప్రచారం చేసి మహిళలు, బాలికల్లో అవగాహన పెంపొందించాలన్నారు. అనంతరం సఖీ కేంద్రం నూతన భవనాన్ని సందర్శించి మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి మధురిమ, సెంటర్ ఆర్గనైజర్ హైమావతి, రహదారులు భవనాలు శాఖ ఈఈ సురేశ్ పాల్గొన్నారు.

నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి

జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకంలో భాగంగా మొదటి దశ పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఇంజినీరింగ్ అధికారులు, ఎంఈవోలను మంజూరైన పనులు ఎంతవరకు పూర్తయ్యాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మండల ప్రత్యేక అధికారులు మొదటి దశలో ఏమైనా పనులు పెండింగ్‌లో ఉంటే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తయిన పనుల వివరాలను మెజర్‌మెంట్ బుక్కులో వెంటనే నమోదు చేయించాలని ఆదేశించారు. ఎంవోఎంబీ పాఠశాలలో మిగిలిపోయిన పనులకు అంచనాలు తయారు చేసి పంపించాలన్నారు. రెండో దశలో మంజూరైన పనులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. మూడో దశ పనుల అంచనాలను తయారు చేసి పంపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు జిల్లాలోని 162 అంగన్‌వాడీలను ఉన్నతీకరిస్తామని, రూ. 1.50లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీవో సత్యనారాయణరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ మనక్‌లో విద్యార్థులు పాల్గొనాలి

జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఇన్‌స్పైర్ – మనక్‌లో పాల్గొనాలని కలెక్టర్ ప్రావీణ్య కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. జూలై 1న ప్రారంభమైన ఇన్‌స్పైర్ నామినేషన్ల గడువు సెప్టెంబర్ 15గా పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ హై, జిల్లా సైన్స్ అధికారి ఎస్ శ్రీనివాసస్వామి పాల్గొన్నారు.

ఐనవోలు మండలం వెంకటాపురం కొండపర్తి గ్రామాల మధ్య బురద రోడ్డుపై నాటు వేస్తూ నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు, గ్రామస్తులు

ఎంసీఏ, ఎంబీఏ పరీక్షల టైం టేబుల్ విడుదల

హనుమకొండ చౌరస్తా, జూలై 26 : కేయూ ఎంసీఏ మొదటి సంవత్సరం(రెండో సెమిస్టర్) పరీక్ష టైం టేబుల్‌ను పరీక్షల నియంత్రణాధికారి నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి నాగరాజు శుక్రవారం విడుదల చేశారు. ఆగస్టు 8న మొదటి పేపర్, 13న రెండో పేపర్, 17న మూడో పేపర్, 20న నాలుగో పేపర్, 22న ఐదో పేపర్ ఉంటాయని, పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతాయని పేర్కొన్నారు. అలాగే ఎంబీఏ మొదటి సంవత్సరం(రెండో సెమిస్టర్) పరీక్షలు 8న మొదటి పేపర్, 13న రెండో పేపర్, 17న మూడో పేపర్, 20న నాలుగో పేపర్, 22న ఐదో పేపర్, 24న ఆరో పేపర్, 27న ఏడో పేపర్ ఉంటాయని, పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయత్రం 5 గంటల వరకు జరుగుతాయని వారు తెలిపారు.

దూరవిద్య ఎంఎస్‌డబ్ల్యూ, బీఎల్ ఐఎస్సీ..

హనుమకొండ చౌరస్తా, జూలై 26 : కేయూ దూరవిద్య ఎంఎస్‌డబ్ల్యూ చివరి సంవత్సరం పరీక్షల టైంటేబుల్‌ను పరీక్షల నియంత్రణాధికారి నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి నరేందర్ శుక్రవారం విడుదల చేశారు. ఆగస్టు 17న మొదటి పేపర్, 20న రెండో పేపర్, 22న మూడో, 24న నాలుగో పేపర్, సెప్టెంబర్ 2న ఐదో పేపర్, 4న ఆరో పేపర్ ఉంటాయని, పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయత్రం 5 గంటల వరకు విశ్వవిద్యాలయ కళాశాలలో జరుగుతాయని పేర్కొన్నారు. అలాగే బీఎల్ఐఎస్సీ (ఎక్స్ విద్యార్థులకు) పరీక్షలు ఆగస్టు 13న మొదటి పేపర్, 16న రెండో పేపర్, 19న మూడో పేపర్, 21న నాలుగో పేపర్, 23న ఐదో పేపర్, 27న ఆరో పేపర్, సెప్టెంబర్ 2న, 4వ తేదీల్లో ప్రాక్టికల్స్ ఉంటాయని, పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

బీఫార్మసీ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, జూలై 26 : కాకతీయ యూనివర్సిటీ బీఫార్మసీ (సప్లిమెంటరీ) మొదటి సెమిస్టర్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. పరీక్ష తీరుతెన్నులను పరీక్షల నియంత్రణాధికారి నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి నాగరాజు విశ్వవిద్యాలయ ఫార్మసీ కాలేజీలో పరిశీలించారు. వీరి వెంట కాలేజీ ప్రిన్సిపాల్ ప్రసాద్ ఉన్నారు.

సివిల్స్ ఉచిత శిక్షణ పోస్టర్ల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, జూలై 26 : ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల వారికి సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష ఉచిత శిక్షణకు సంబంధించిన పోస్టర్లను కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఆవిష్కరించారు. అభ్యర్థులు http://tsstudycircle.co.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని, వీరికి ఆగస్టు 11న ఎంపిక పరీక్ష నిర్వహిస్తామన్నారు. ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా ప్రవేశం కల్పించి ఎస్సీ, స్టడీ సర్కిల్ బంజారాహిల్స్‌లో ఉచిత వసతి, భోజనంతో శిక్షణ ఇస్తామని ఎస్సీ కులాల అధ్యయన కేంద్రం ఉమ్మడి వరంగల్ జిల్లా సంచాలకుడు జగన్‌మోహన్ తెలిపారు. కార్యక్రమంలో వసతి గృహ సంచాలకుడు రాజ్‌కుమార్, సహాయ రిజిస్ట్రార్ ప్రణయ్‌కుమార్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు జరపాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 26 : బీసీల రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీలో బీసీ కులగణన కోసం జీవో 26 ఇచ్చి రూ.150 కోట్లు బడ్జెట్ కేటాయించిందని గుర్తుచేశారు. త్వరలో బీసీ కులగణన చేపట్టి బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచుతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పుడు పాత రిజర్వేషన్ ప్రకారమే ఆగస్టులో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

ఐటీ రిటర్న్‌లో తప్పడు సమాచారం ఇస్తే చర్యలు

సుబేదారి, జూలై 26 : ఆదాయ పన్ను రీఫండ్ కోసం తప్పుడు సమాచారం ఇస్తే బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అదనపు డీసీపీ రవి హెచ్చరించారు. ఐటీ రిటర్న్‌పై గురువారం హనుమకొండలోని సీపీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఆదాయ పన్ను రీఫండ్ క్లెయిమ్ చేస్తున్నట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చిందని, తప్పుడు పద్ధతిలో దరఖాస్తు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఆదాయ పన్ను శాఖ జిల్లా అధికారి మహేందర్‌బాబు మాట్లాడుతూ.. ఇటీవల కొందరు ప్రభుత్వ ఉద్యోగులు ఐటీఆర్ యూ ఫారం ద్వారా సవరణలు చేసి పన్నులు చెల్లిస్తున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించాలన్నారు. అదనపు డీసీపీలు సంజీవ్, సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకంతో లాభాలు

సుబేదారి, జూలై 26 : పంటల సాగులో సేంద్రియ ఎరువుల వాడకంతో లాభాలు ఉంటాయని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. స్పిక్ ఫర్టిలైజర్ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులపై శుక్రవారం హంటర్‌రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సేంద్రియ ఎరువులు వినియోగించడం ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని అన్నారు. కార్యక్రమంలో స్పిక్ ఫర్టిలైజర్ మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ, ఆర్ఎం సుభాశ్ పాల్గొన్నారు.

ఐసీసీసీని సమర్థవంతంగా నిర్వహించాలి

గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

ఉద్యోగులతో మాట్లాడుతున్న కమిషనర్

వరంగల్, జూలై 26 : ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించారు. స్మార్ట్‌సిటీ ప్రతినిధులు ఐసీసీసీలోని కాంపోనెంట్లను కమిషనర్‌కు వివరించారు. అడాప్టెడ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్‌లో భాగంగా నగరంలోని 10 జంక్షన్లలో కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 8 జంక్షన్లలో ఏర్పాటు చేశామని తెలిపారు. రాడార్ సాంకేతికతతో గ్రీన్ లైట్‌ను సూచిస్తామని వివరించారు. ప్రస్తుతం 80 శాతం నిర్వహణ జరుగుతోందని, మిగితా కాంపోనెంట్లను అనుసంధానం చేసి వంద శాతం నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలో 500 సర్వేలెన్స్ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఇందులో 200 కెమెరాలను పోలీసు శాఖకు కేటాయించామని తెలిపారు. రాంపూర్‌లోని డంపింగ్ యార్డు, సెకండ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్, నీటి సరఫరాకు సంబంధించిన నగరంలోని ప్రధాన వాల్వ్‌ల వద్ద ఏర్పాటు చేస్తామని తెలిపారు. నగరంపై నిఘా కోసం ఉర్సు గుట్ట, వడ్డేపల్లి చెరువు, భద్రకాళీ బండ్, బంధం చెరువుల వద్ద 75 సర్వేలెన్స్ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్‌కు వివరించారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వల స్థాయిని తెలుసుకునే అవకాశం ఉంటుందని, అధికారులు, సిబ్బంది, ప్రజలను అప్రమత్తం చేయొచ్చని తెలిపారు. నగరంలో ఐదు ప్రాంతాల్లో మేజర్ డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేస్తామని, దీంతో విపత్తుల హెచ్చరికలు, పన్నులు చెల్లించాలని ప్రజలకు తెలుపడం సులభమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌వో రాజేశ్, ఐటీ మేనేజర్ రమేశ్, స్మార్ట్‌సిటీ పీఎంసీ ఆనంద్ వోలేటి తదితరులు పాల్గొన్నారు.

క్యాంటీన్‌ను త్వరగా రిపేర్ చేయాలి

కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ ఆవరణలోని క్యాంటీన్ మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. శుక్రవారం ఆమె క్యాంటీన్‌ను పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా బల్దియా ఆవరణలోని క్యాంటీన్‌ను స్వయం సహాయ సంఘానికి కేటాయించనున్నారు. అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, మెప్మా టౌన్ ప్రాజెక్ట్ అధికారి కోలా రాజేశ్‌కుమార్, టీఎంసీ రమేశ్, ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్వత్ సభకు 'ఐనవోలు' ప్రాంగణంగా నామకరణం

కాజీపేట, జూలై 26 : యాదగిరి గుట్టలో హయగ్రీవ గాయత్రీ ఆశ్రమంలో ఈ నెల 27, 28న జరిగే విద్వత్ సమ్మేళనం–2024 ప్రాంగణానికి దివంగత ఐనవోలు అనంత మల్లయ్య శర్మ సిద్ధాంతి నామకరణం చేయనున్నట్లు శ్వేతార్క దేవాలయ పరిపాలన నిర్వాహణాధికారులు రాధాకృష్ణశర్మ, సాయికృష్ణ శర్మ తెలిపారు. తెలంగాణ విద్వత్ సభ 2018లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదేశానుసారం ప్రతి ఏడాది రెండు రోజుల సభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్వత్ సభ పక్షాన పలువురు ప్రముఖులు నివాళులర్పించనున్నట్లు తెలిపారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

- బడ్జెట్‌లో కేవలం 7శాతం నిధుల కేటాయింపు దారుణం
- బీఆర్ఎస్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు

ఆర్ట్స్ కళాశాల ఎదుట రాస్తారోకో చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

హనుమకొండ చౌరస్తా, జూలై 26 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించకపోవడంతో కేయూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రంథాలయం ఎదుట బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ కేయూ ప్రధాన కార్యదర్శి మర్రి మహేశ్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే విద్యారంగానికి 30 శాతం శాతం నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సాయితేజ, వంశీ, శంషుద్దీన్, నర్సింహ, గణేశ్ పాల్గొన్నారు. అలాగే హనుమకొండలోని జూనియర్ కాలేజీ జంక్షన్‌లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ బడ్జెట్ ప్రతులను డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ప్రజాపాలన పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్లో ఏడు శాతం నిధులు మాత్రమే కేటాయించడం సిగ్గుచేటన్నారు. వెంటనే సవరణ చేసి విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కే శ్రావణ్, డీఎస్ఏ జిల్లా నాయకులు అనిల్, భాను, శివకుమార్, నాగరాజు, అక్షిత, శ్రీహిత, చందన, సంతోష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు కేటాయింపులేవి..

పరకాల : రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు నిధులు కేటాయించకుండా ప్రభుత్వం చిన్నచూపు చూసిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు దేవునూరి మేఘనాథ్ అన్నారు. జిల్లాకు నిధులు కేటాయించకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాచం గురు ప్రసాద్, గుజ్జ సత్యనారాయణ, గాజుల నిరంజన్, కుక్కల విజయ్, దగ్గ విజేందర్ రావు, మార్త రాజభద్రయ్య పాల్గొన్నారు.

ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్..

శాయంపేట : ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, అన్ని రంగాలను మోసం చేశారని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ, మైలారం గ్రామ మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్ అన్నారు. బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ శాయంపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. ఆరు గ్యారెంటీలు నీరు గారిపోయాయని, సంక్షేమం పడకేసిందని, అంతా అగమ్యగోచరంగా తయారైందని మండిపడ్డారు. మహ